

శ్రీ శంకరాచార్య విరచితమ్

శ్రీ మీనాక్షీ పంచరత్నమ్

శ్రీరస్తు — భావార్థముతో. — శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



మీనాక్షీ మణిమాల అష్టకమ్

01. మధురాపురి నాయికే నమస్తే మధురా లాపిశుకా భిరామహస్తే।
మలయ ధ్వజ పాండ్య రాజ కన్యే మయి మీనాక్షి కృపాం విదేహి ధన్యే॥

02. కచ నిర్జిత కాల మేఘ కాంతే కమలా సేవిత పాద పంకజాంతే।
మధురాపుర వల్లభేష్ట కాంతే మయి మీనాక్షి దయాం విదేహి శాంతే॥

03. కుచ యుగ్మ విధూత చక్రవాకే కృపయా పాలిత సర్వ జీవ లోకే।
మలయ ధ్వజ సంతతేః పతాకే మయి మీనాక్షి కృపాం విదేహి పాకే

04. విధి వాహన జేత్రు కేలియానే విమతా మోటన పూజితాపదానే।
మధురే క్షణ భావ భూత మీనే మయి మీనాక్షి కృపాం విదేహి దీనే॥

05. తపనీయ పయో జినీ తటస్థే తుహిన ప్రాయ మహీధరో ధరస్థే।
మధ నారి పిరగ్రహే, క్రుతార్థే మయి మీనాక్షి కృపాం నిదేహి సార్థే॥

06. కల కీర కలోక్తి నాధ దక్షే కలి తానేక జగన్నివాసి రక్షే।
మదనాశుగ హల్ల కాంత పాణే మయి మీనాక్షి కృపాం కురు ప్రవీణే॥

07. మధు వైరి విరించ ముఖ్య సేవ్యే మనసా భావిత చంద్రమౌళి సవ్యే।
తరసా పరిభూత యజ్ఞ హవ్యే మయి మీనాక్షి కృపాం విదేహి భవ్యే॥

08. జగదంబ కదంబ మూల వాసే కమలామోద ముఖేందు మందహాసే।
మద మందిర చారు దృగ్ విలాసే మయి మీనాక్షి కృపాం విదేహి దాసే॥

09. పఠతామనిశం ప్రభాత కాలే మణిమాలాష్టక మష్టభూతి దాయీ।
ఘటికాశత చాతురీం ప్రదధ్యాత్ కరుణా పూర్ణ కటాక్ష సన్నివేశాత్॥

ఇతి శ్రీ మీనాక్షి మణిమాల అష్టకమ్ సంపూర్ణమ్

శ్రీ మీనాక్షీ పంచరత్నమ్ - భావార్థముతో.

01. ఉద్యద్భాను సహస్రకోటిసదృశాం కేయూరహారోజ్జ్వలాం
బింబోష్ఠీం స్మితదంతపంక్తిరుచిరాం పీతాంబరాలంకృతమ్।
విష్ణుబ్రహ్మసురేంద్రసేవితపదాం త్త్వస్వరూపాం శివాం
మీనాక్షీం ప్రణతోఽస్మి సంతతమహం కారుణ్యవారాన్నిధిమ్॥

ఉదయించుచున్న వేలకోట్ల సూర్యులతో సమానమైనది, కంకణములతో, హారములతో ప్రకాశించుచున్నది, దొండపండ్ల వంటి పెదవులు కలది, చిరునవ్వు లొలుకు దంతముల కాంతి కలది, పీతాంబరములను ధరించినది, విష్ణు - బ్రహ్మ - దేవేంద్రులచే సేవించబడునది, తత్త్వ స్వరూపిణియైనది, శుభమును కల్గించునది, దయాసముద్రమైనది అగు మీనాక్షీదేవిని నేను ఎల్లప్పుడు నమస్కరించు చున్నాను.

మీనాక్షీ దేవి యొక్క కాంతి ఉదయించుచున్న వేలకోట్ల సూర్యుల కాంతికి సమానమైనది. ఆమె కేయూరములతో, హారములతో నొప్పుచుండును. దొండపండుల వంటి పెదవులు, చిరునవ్వుతో వెలువడు దంతకాంతులు కలిగి, పచ్చని పట్టుచీరలతో, బ్రహ్మ విష్ణు మహేంద్రులచే ఆరాధింపబడు పాదములు కలదై, ఇరువదినాల్గు తత్త్వముల రూపమై, వెలుగొందుచుండును. అట్టి దయాసాగరమైన మంగళ స్వరూపమైన మీనాక్షీ దేవి నెల్లప్పుడును నమస్కరింతును.

02. ముక్తాహారలసత్కిరీటరుచిరాం పూర్ణేందువక్త్రప్రభాం
శింజన్నూపురకింకిణీమణిధరాం పద్మప్రభాభాసురామ్।
సర్వాభీష్టఫలప్రదాం గిరిసుతాం వాణీరమాసేవితాం
మీనాక్షీం ప్రణతోఽస్మి సంతతమహం కారుణ్యవారాన్నిధిమ్॥

ముత్యాలహారాలు అలంకరించిన కిరీటముతో శోభించు చున్నది, నిండు చంద్రుని వంటి ముఖకాంతి కలది, ఘల్లుమంటున్న అందెలు ధరించినది, పద్మములవంటి సౌందర్యము కలది, కోరికలన్నిటినీ తీర్చునది, హిమవంతుని కుమార్తెయైనది, సరస్వతి - లక్ష్మీదేవులచే సేవించబడుచున్నది, దయాసముద్రమైనది అగు మీనాక్షీదేవిని నేను ఎల్లప్పుడు నమస్కరించుచున్నాను.

మీనాక్షీదేవి ధరించిన కిరీటమున మంచి ముత్తెముల దండలు శోభించు చుండును. పున్నమి చందురుని వంటి ముఖకాంతి గలిగినదామె. మణిమయములైన గజ్జెలతో మ్రోగుచున్న అందెలామె ధరించును. ఆమెకాంతి పద్మములకాంతి కలిగినది, అందరకు కోరిన కోర్కెలనొసగు ఆ హిమగిరిసుతను లక్ష్మీ సరస్వతీ సంసేవితను, కరుణకు కడలియైన మీనాక్షీ దేవిని నే నెల్లప్పుడు నమస్కరింతును.

03\. శ్రీవిద్యాం శివవామభాగనిలయాం హ్రీంకారమంత్రోజ్జ్వలాం
శ్రీచక్రాంకిత బిందు మధ్యవసతిం శ్రీమత్సభానాయికామ్।
శ్రీమత్షణ్ముఖవిఘ్న రాజననీం శ్రీమజ్జగన్మోహినీం
మీనాక్షీం ప్రణతోస్మి సంతతమహం కారుణ్యవారాన్నిధిమ్॥

శ్రీ విద్యాస్వరూపిణి, శివుని ఎడమభాగమునందు నివసించునది, హ్రీంకార మంత్రముతో ఉజ్జ్వలమైనది, శ్రీచక్రములోని బిందువు మధ్య నివసించునది, ఐశ్వర్యవంతమైన సభకు అధిదేవతయైనది, కుమారస్వామి - వినాయకులకు కన్నతల్లియైనది అగు మీనాక్షీదేవిని నేను ఎల్లప్పుడు నమస్కరించు చున్నాను.

మీనాక్షీ దేవియే శ్రీయుక్త మంత్రవిద్యా స్వరూపిణి. శివుని యెడమ భాగమామెకు నిలయము, హ్రీంకార ప్రధానమైన మంత్రరాజమునందు ఆమె వెలుగును జిమ్మును. శ్రీచక్రములోని బిందువుయొక్క నడిమిభాగము ఆమెకు నివాసము, సర్వలోక మోహకములైన సిరుల కామె అటపట్టు, శ్రీమంతలైన వినాయక కుమారుల కామె

కన్నతల్లి. సిరిమీరు చింతామణిమయ సభాగేహమున కామె యధిష్ఠాత్రి, ఇట్టి దయాసాగరయైన మీనాక్షీదేవి కెప్పుడును నమస్కరింతును.

04. శ్రీమత్సుందరనాయకీం భయహరాం జ్ఞానప్రదాం నిర్మలాం
శ్యామాభాం కమలాసనార్చితపదాం నారాయణస్యానుజామ్।
వీణావేణుమృదంగవద్యరసికాం నానావిధాడమ్బికాం
మీనాక్షీం ప్రణతోస్మి సంతతమహం కారుణ్యవారాన్నిధిమ్॥

సుందరేశ్వరుని భార్యయైనది, భయముని తొలగింప చేయునది, జ్ఞానము నిచ్చునది, నిర్మలమైనది, నల్లని కాంతి కలది, బ్రహ్మదేవునిచే ఆరాధించబడునది, నారాయణుని సోదరియైనది, వీణ - వేణు - మృదంగ వాద్యములను ఆస్వాదించునది, నానా విధములైన ఆడంబరములు కలది, దయాసముద్రమైనది అగు మీనాక్షీదేవిని నేను ఎల్లప్పుడు నమస్కరించుచున్నాను.

మీనాక్షీ దేవి సుందరేశ్వరునకు మిక్కిలి ప్రేమ పాత్రురాలగు ఇల్లాలు. ఆమె సర్వ భయములను పోగొట్టును. జ్ఞానమును ప్రకాశింపజేయును. ఆమె నిర్మలమైనది. నల్లని కాంతిగలది. ఆమె పాదములను బ్రహ్మ ఆరాధించు చుండును. ఆమె నారాయణునకు తోబుట్టువు, వీణా వేణు మృదంగాది వాద్యముల రసము నెరింగినది. ఆమె అనేక విధములైన వ్యవహారముల ఆడంబరములతో నొప్పుచుండును. ఇట్టి దయాసాగరయైన మీనాక్షీదేవి నెప్పుడును నమస్కరింతును.

05. నానాయోగిమునీంద్రహృద్యవసతిం నానార్థసిద్ధిప్రదాం
నానాపుష్పవిరాజితాంఘ్రియుగళాం నారాయణేనార్చితామ్।
నాదబ్రహ్మమయీం పరాత్పరతరాం నానార్థతత్త్వాత్మికాం
మీనాక్షీం ప్రణతోస్మి సంతతమహం కారుణ్యవారాన్నిధిమ్॥

అనేక యోగుల - మునీశ్వరుల హృదయములందు నివసించునది, అనేక కార్యములను సిద్ధింపచేయునది, బహువిధపుష్పములతో అలంకరింపబడిన రెండు పాదములు కలది, నారాయణునిచే పూజింపబడునది, నాదబ్రహ్మస్వరూపిణియైనది, శ్రేష్టమైన దానికంటే శ్రేష్టమైనది అనేక పరమార్థముల తత్త్వమైనది, దయా సముద్రమైనది, అగు మీనాక్షీదేవిని నేను ఎల్లప్పుడు నమస్కరించుచున్నాను.

నానావిధములైన తరుణోపాయములను సమకూర్చుకొను మునివరుల హృదయములను ఎడబాయకుండునదియును, అనేకములైన కార్యసిద్ధులను సమకూర్చునదియును, బహువిధ పుణ్య విశేషములు గల వారికి మాత్రమే వెల్లడియగు పాదపద్మములు గలదియు, నారాయణునిచే ఆరాధింప బడునదియును, శబ్దబ్రహ్మ స్వరూపిణియు, పరమైయున్న మహత్తుకంటెను పరతత్త్వమైనదియును, నానావిధములైన వస్తుతత్త్వములన్నియు తానేయైనదియును అగు మీనాక్షీ దేవిని దయారస పయోధిని ఎల్లప్పుడును మ్రొక్కుచుందును.

- - - = - - -


Bhakti App Store
Meenaksi Amman

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. --- 994 994 1430 OR 944 044 9650)

Kiron Type Institute